RNI No: 2011 / 39606

# పబ్లిక్ టుడే

దిన పత్రిక

కడప / అన్నమయ్య

సంపుటి: 2 సంచిక: 184 ఆదివారం 31 ఆగస్టు 2025

పబ్లిషర్: రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా



## బొప్పాయికి గిట్టుబాటు ధర కరవు

### దిక్కుతోచని స్థితిలో రైతులు

చిట్వేలి పబ్లిక్ టుడే ఆగస్టు 30: అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ నియోజకవర్గంలో విస్తారముగా బొప్పాయి పంట ఎక్కువగా ఈ నియోజకవర్గంలో రైతులు పండిస్తున్నారు రైతు సంవత్సరం అంటూ కష్టపడిన చివరకు మిగిలేది బూడిదే అని రైతులు ఆవేదనతో రగిలిపోతూ ప్రభుత్వం మాత్రం రైతులకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తున్నాము అని చెప్పి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను నట్టేట ముంచుతున్నారని ఇదివరకు నెలరోజులు క్రితం అన్నమయ్య జిల్లా కలెక్టర్ గారు రైల్వే కోడూరు నియోజకవర్గం వచ్చి వ్యాపారస్తులను నచ్చజెప్పి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వారితో చర్చలు జరిపి చివరకు పది రూపాయలు నిర్ణయించడం జరిగింది రెండు రోజులు దానిని పాటించి దళారులు కలెక్టర్ మాట కూడా అధికారం చేస్తూ చేస్తూ ఈరోజుకు కేవలం కిలో ఐదు రూపాయలకు చేయడం చాలా దారుణంగా ఉందని దీనికి రైతు ఆగ్రహంతో రగిలిపోతూ ఆఖరికి కాస్త పురుగుల మందు తీసుకొని చనిపోవాల్సిందని రైతు నారాయణ మరి కొంతమంది ఆవేదన వ్యక్తం చేశారు ఎందుకు ఇలా చేస్తున్నారని ఏఐటియుసి సిహెచ్ చంద్రశేఖర్ ఎంతోమంది రైతుల తరఫున ఉద్యమ చేపట్టిన దానిని ప్రభుత్వం నీరుగారిస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని వారు వ్యక్తం చేయడం జరిగినది కనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను గుర్తించి బొప్పాయి గిట్టుబాటు ధర కల్పించేంతవరకు మా పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు.

## సాంకేతిక అభివృద్ధితో రైతులకు ప్రయోజనం

### బాధిత కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటాం

### కడప ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల ( పబ్లిక్ టుడే ): సాంకేతిక అభివృద్ధితో రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని ప్రతి రైతు సాంకేతికతను అలవర్చుకోవాలని, బాధిత కుటుంబాలను అన్నివిధాల ఆదుకుంటామని వైయస్సార్ కడప జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని లింగాల మండలంలో పట్నూతల గ్రామంలో ఆనారోగ్యంతో మరణించిన తేరా శివారెడ్డి కుటుంబాన్ని , దిగువపల్లె లో రోశిరెడ్డి కుటుంబాన్నీ శనివారం కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పరామర్శించి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎవరు




అధైర్యపడవద్దని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం అంబకపల్లి గంగమ్మ కుంట ను పరిశీలించారు. అనంతరం నల్లపురెడ్డిపల్లి గ్రామం లోని యువకులు రైతుల కోసం క్రియేట్ చేసిన యాప్ ను ప్రారంభించారు. యువత ముందుకు వచ్చి రైతులకు మేలు జరిగే సాంకేతికతను రైతులకు అర్థమయ్యేలా వివరించి వారి అభివృద్ధికి దోహదపడాలని యువతకు సూచించారు. తదనంతరం పులివెందుల పట్టణంలో శంకర నేత్రాలయ మేసూ పుట్టపర్తి (మిగతా 2వ పేజీలో)

## హంద్రీ-నీవాతో తంబళ్లపల్లె మరో కోనసీమ

### కృష్ణా జలాలకు జలహారతి

### నా పూర్వజన్మ సుకృతం

### దాసరిపల్లి జయచంద్రారెడ్డి

బి.కొత్తకోట ఆగస్టు 30 పబ్లిక్ టుడే : తంబళ్లపల్లె నియోజకవర్గంలోని రైతుల భూములు హంద్రీనీవా జలాలతో పాడి పంటలు సమృద్ధిగా పండి మరో కోనసీమగా మారుతుందని ఈ కృష్ణా జలాలకు జలహారతి నిర్వహించడం నా పూర్వ జన్మ సుకృతమని తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి తెలిపారు. శనివారం ఆయన కురబలకోట మండలం



దొమ్మనబావి వద్ద ఆశేష జన వాహిని జయ జయ ద్వానాల మధ్య హంద్రీనీవా కాలువ నీటికి సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పర్యటనకు వస్తే ఈ పాపాల పెద్దిరెడ్డి అనుచరులు అడ్డుకొని దాడులకు పాల్పడితే అదే ప్రాంతానికి హంద్రీనీవా జలాలను రప్పించి ప్రజల మన్ననలు పొందిన ఘనత సీఎం చంద్రబాబుకు దక్కినట్లు కొనియాడారు. తంబళ్లపల్లె ను అన్ని రకాలుగా దోచుకున్న పెద్దిరెడ్డి కుటుంబం రైతుల భూములను దోచుకుని నిలువునా ముంచి పాపాలు చేస్తే మా కూటమి ప్రభుత్వం కృష్ణా జలాలతో మా రైతుల భూములను పునీతం చేసినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేసి పెన్షన్ల నుండి మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం వరకు ప్రతి సంక్షేమ పథకం (మిగతా 2వ పేజీలో)



## లక్ష్మి మాధవరావు స్వామి వినాయక విగ్రహాన్ని సందర్శించిన శ్రీశ్రీ విరజానంద స్వామి

మైదుకూరు పబ్లిక్ టుడే : మైదుకూరు వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శ్రీ కృష్ణ దేవరాయలు కూడలిలో శ్రీ లక్ష్మి మాధవరాయస్వామి యూత్ ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని 3 రోజు తోట ఉత్సవ అలంకారం లో భక్తులకు దర్శనమిచ్చారు. కమిటీ సభ్యులు పిలుపుమేరకు శ్రీ అచానందల ఆశ్రమం పీఠాధిపతి శ్రీశ్రీ విరజానంద స్వామి సందర్శించారు. స్వామివారికి కమిటీ సభ్యులు ఘనస్వాగతం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తోట ఉత్సవం అలంకరణలో స్వామివారు చూడముచ్చటగా ఉన్నారని విరజానంద స్వాముల తెలియజేశారు. అనంతరం కమిటీ సభ్యులు దుశాలవ తో సత్కరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సునీల్, సత్య, చంటి, అంజి, సిద్దయ్య, కిషోర్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.


## సాంకేతిక అభివృద్ధితో రైతులకు ప్రయోజనం

**(1వ పేజీ తరువాయి)**మరియు కంభం తిరుమల రెడ్డి కుటుంబ సభ్యులు( యుఎస్ఏ) ఉచిత కంటి పొర చికిత్స వైద్య శిబిరం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజలకు మేలు జరిగే కార్యక్రమాలు చేపట్టినందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైయస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ ఛైర్మెన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గోటూరు చిన్నప్ప , రాష్ట్ర సివిల్ సప్లై మాజీ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి,కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## లడ్డు వేలం పాటలో రూ.71 వేలకు దక్కించుకున్న వైసీపీ నేత రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి

మైదుకూరు పబ్లిక్ టుడే: లడ్డు వేలం పాటలో 71 వేలకు దక్కించుకున్న వైఎస్ఆర్సిపి నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ రెడ్య%శీ% చంద్రశేఖర్ రెడ్డి,వెండి చెంబను 40 వేలకు దక్కించుకున్న వైఎస్ఆర్సిపి నేత రెడ్య%శీ% సునీల్ కుమార్ రెడ్డి,డబ్బుల దండను 37 వేలకు దక్కించుకున్న వైఎస్ఆర్సిపి నేత తవ్వా సతీష్ రెడ్డి. మైదుకూరు నియోజకవర్గం లోని ఖాజీపేట మండలం, దుంపలగట్టు గ్రామంలో ఎలిమెంటరీ పాఠశాల వద్ద వైఎస్సార్సీపీ శ్రేణులలు ఏర్పాటుచేసిన ఘననాథుడు (వినాయకుడు) 3 రోజులు పూజలు అందుకొని నాలుగవ రోజు శనివారం సాయంత్రం బాణాసంచా పేలుళ్లతో డప్పు వాయిద్యాలు నడుమ డి. జె మోతలతో పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి శ్రేణులు, ప్రజలు పాల్గొనగా గ్రామంలోని పురవీధుల్లో ఆర్భాటంగా, ఘనంగా,



అట్టహాసంగా ఊరేగింపు జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దుంపలగట్టులో శ్రీ వినాయకుని పండుగ జరుపుకోవడం విశేషం.. ఎప్పటిలాగే పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.. అనంతరం చెన్నూర్ లోని పెన్నా నదిలో నిమజ్జనం చేశారు. ఆటలు పోటీలు, ఉట్టి కొట్టే పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అన్న ప్రసాదం ఘనంగా జరిగింది.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసిన గోశెట్టి చిలుంగారి కృష్ణమూర్తి

మైదుకూరు పబ్లిక్ టుడే : ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారిని కలిసిన మైదుకూరు నియోజకవర్గం జనసేన సీనియర్ నాయకుడు గోశెట్టి చిలుంగారి కృష్ణమూర్తి కలవడం జరిగింది. సేనతోసేనానిపేరిట విశాఖపట్టణంలో జరిగిన మూడు రోజుల విస్తృత స్థాయి సమావేశాల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొని పార్టీ బలోపేతానికి, కూటమి ప్రభుత్వ పాలనపై, స్థానికంగా కూటమి పార్టీలతో సమన్వయం వంటి కీలక అంశాలపై దిశా నిర్దేశం చేసిన జనసేన అధ్యక్షులురానున్న రెండు నెలల కాలంలో పూర్తిస్థాయిలో పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టి నెలలో 10రోజుల పాటు భవిష్యత్తు నాయకత్వానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు స్పష్టం చేయడం జనసేన క్యాడర్ లో ఉత్సాహం నింపిందని రాజకీయ వర్గాల్లో వినికిడి గురించి తెలిపారు.



## హంద్రీ-నీవాతో తంబళ్లపల్లె మరో కోనసీమ

**(1వ పేజీ తరువాయి)** ప్రజల చెంతకు చేర్చిన ఘనత మాదేనని హర్ష ద్వానాల మధ్య ప్రకటించారు. తంబళ్లపల్లె అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి తో పాటు జిల్లా మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి జోడెద్దుల్లా సహకరిస్తున్నారని వారి స్ఫూర్తితో తంబళ్లపల్లె నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి కోసం అహర్నిశలు కృషి చేయడానికి నా చివరి రక్తపు బొట్టు ఉన్నంతవరకు కృషి చేస్తానని బావోద్వేగంతో తెలిపారు. తొలుత దాసరి పల్లె జయచంద్ర రెడ్డి ని కురబలకోట మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులతో పాటు రైతులు పెద్ద ఎత్తున పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినవ భగీరథుడు చంద్రబాబు నాయుడు, జయచంద్ర రెడ్డి నాయకత్వాలు వర్ధిల్లాలి నినాదాలతో ఆ ప్రాంతం హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, టిడిపి రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు, తంబళ్లపల్లె నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జీలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

### హక్కుల కోసం పోరాటం చేయాలి

### అవగాహన సదస్సు లో వక్తలు

చింతకొమ్మదిన్నె : పబ్లిక్ టుడే,యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని ప్రజల హక్కులను కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చిత్తూరు,కర్నూలు కు చెందిన గోరంట్ల సుదర్శన్,రామ కృష్ణారెడ్డి లు అన్నారు శనివారం స్థానిక కడప ప్రెస్ క్లబ్ లో ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ అశోక్ కుమార్ అధ్యక్షతన హేతువాద సంఘం నాయకులు సీఆర్వీ ప్రసాద్ నేతృత్వంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథులు గా హాజరైన సుదర్శన్, రామకృష్ణా రెడ్డి లు మాట్లాడుతూ పాత తరం నాయకుల స్ఫూర్తిని నేటి యువత



తీసుకోవాలని అన్నారు.ప్రజా స్వామ్యం పై అవగాహన కల్పించడ మే లక్ష్యంగా పని చేయాలని సూచించారు.ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రజా స్వామ్యం పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు.దేశంలో అసలైన ప్రజాస్వామ్యం లేదని శ్రీ శ్రీ తన పాటల ద్వారా ఆనాడే చెప్పాడని గుర్తు చేశారు.డా బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రా జ్యాంగం ఆధునిక ధర్మశాస్త్రమని చెప్పారు.నేడు ఒక కులం పై మరో కులం,ఒక మతం పై మరో మతం దాడి చేసుకొనే విధంగా నేటి పాలకులు మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విచ్చిన్నం చేస్తున్నారని ఆరోపించారు.లౌకిక ప్రజా స్వామ్య వాదులు ఒకే తాటి పైకి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో బిఎస్పీ నేత సగిలి గుర్రప్ప,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు బందెలు ఓబయ్య,దబ్బారా ము,సిపిఐ నాయకులు వెంకట శివ,మనోహర్ రెడ్డి,జై భారత్ గురవయ్య, అవ్వారు మల్లికార్జున,జే వి రమణ, సంగటి మనోహర్, డిఎం ఓబులేసు,ప్రజా సంఘాలు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మధురమైనది తెలుగు భాష

మైదుకూరు పబ్లిక్ టుడే: తెలుగు మాతృభాషాదినోత్సవాన్ని పురస్కరించుకొని సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మరియం హైస్కూల్ నందు సెయింట్ జాన్స్ స్కూల్ అధినేత డాక్టర్ వై. సుందరేషన్, ప్రధానో ఉపాధ్యాయురాలు రై. జ్యోత్స్న ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవం వేడుకలు గిడుగు వెంకటరామమూర్తి గారి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కారక్రమానికి ముఖ్య అతిధిగా గిడుగు సాహిత్య కళా,సేవారంగాల జాతీయ పురస్కార అవార్డు గ్రహత అయిన భూమిరెడ్డి రవి కళ్యాణ్ గారిని ఆహ్వానించడం జరిగినది. ఈ సందర్భంగా శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తెలుగు ఉపాధ్యాయుడు భూమిరెడ్డి రవికళ్యాణ్ మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదని, తెలుగు భాష స్థిరస్థాయిగా ఉండాలని, తెలుగు భాషను పరిరక్షించుకోవాలని ఆ బాధ్యత అందరిపై ఉందని మాట్లాడారు. గిడుగు రామమూర్తి గారు వాడుక భాష ఉద్యమానికి చేసిన కృషిని కొనియాడారు. విద్యార్థిని విద్యార్థులు కూడా తెలుగు భాష పై మక్కువ పెంచుకొని కుటుంబంలో తల్లిదండ్రులు బంధుమిత్రులతో తెలుగులోనే మాట్లాడే విధంగా పిల్లలను పెద్దలు అలవర్చుకోవాలని తెలుగు పాటల ద్వారా కవిత్వం ద్వారా గిడుగు రామ్మూర్తి గారి జీవిత చరిత్రను వివరించడం జరిగింది. అమ్మ వంటి మధురమైన తెలుగు భాష మన తెలుగు భాషనని తెలుగు భాషకు గొడుగు పట్టిన గిడుగు ఆయన సేవలు మరువలేనివని ఆయన పుట్టినరోజును తెలుగు భాషా దినోత్సవం గా నిర్వహించుకోవడం ఎంతో ఆనందదాయకమని స్కూల్ ప్రాంగణంలో తెలుగు అక్షరాలతో అచ్చులు హల్లులు పొల్లులు తెలుగు కొటేషన్ల ద్వారా తెలుగు పదాలనే అలంకరణగా చేసి వాటి మధ్య అతిథి ఆహ్వానంగా తెలుగు అక్షరాలతో సన్మానం చేసిన విధంగా కనులవిందుగా ఉందని తెలుగు ఉపాధ్యాయురాలు తన కూతురిని తెలుగు తల్లిగా అలంకరణతో తీర్చిదిద్ది పిల్లల భవితవ్యానికి తెలుగు వారు చేస్తున్న దేశ సేవలను వివరించి తెలిపారు. ఈ కారక్రమంలో విద్యార్థులు తెలుగు భాష పాటలతో నృత్య దర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించడం జరిగింది. ఈకార్యంలో సెయింట్ జాన్స్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఈ కార్య క్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.





# లాటరీ పద్ధతిలో బార్లను ఎంపిక చేసిన కలెక్టర్

పబ్లిక్ టుడే రాయచోటి : అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 11 ఓపెన్ బార్లు, ఒక రిజర్వ్డ్ బార్ కు లాటరీ పద్ధతిలో కేటాయింపు జరిపినట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో బార్ల కేటాయింపు లాటరీ డ్రా కార్యక్రమం జరిగింది జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొని మాట్లాడుతూ.. మదనపల్లి డివిజన్‌లో 3 బార్లు, రాయచోటిలో 2 బార్లు, రాజంపేటలో 2 బార్లు, కల్లుగీత కార్మికులకు ఒక రిజర్వ్డ్ బార్ తో మొత్తం 11 ఓపెన్ బార్లకు మరియు ఒక రిజర్వ్డ్ బార్‌కు లాటరీ ద్వారా కేటాయించామని తెలిపారు. మదనపల్లి లో అంగజాల రాజన్న, బి.మనోహర్, బండారు నాగరాజు లు, రాయచోటిలో దొండ్ల హర్షవర్ధన్, పేరం ఇరగంరెడ్డి, రాజంపేటలో కె..సురేష్ కుమార్ నాయుడు, కె.సుబ్బయ్య అలాగే కల్లు గీత కార్మికులకు రిజర్వ్డ్ బార్ కేటాయింపులో బి.కొత్తకోట బార్‌ను కుడుము ఆదిత్యకు లాటరీ డ్రా ద్వారా కేటాయించామని కలెక్టర్ తెలిపారు. మిగిలిన నాలుగు బార్లకు తగినన్ని దరఖాస్తులు రాకపోవడంతో లాటరీ నిర్వహించ లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.



# కిడ్నాప్, హత్యాయత్నం కేసులు నమోదు చేయాలి

## సిపిఐ, డిహెచ్‌పిఎస్ డిమాండ్

మదనపల్లి.. పబ్లిక్ టుడే: భూమి తమకు దక్కదనే ఆక్రోషంతో తమ దాయాదులపై విచక్షణ రహితంగా దాడి చేసి మారనాయుధాలతో హత్యాయత్నానికి పాల్పడిన ములకలచెరువు మండలం బురకాయలకోటకు చెందిన భాస్కర్ గంగాద్రి ఆదిలక్ష్మి భవానీ ప్రసాద్ తదితరులపై కిడ్నాప్ మరియు హత్యాయత్నం కేసులను నమోదు చేసి కఠినంగా శిక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప మదనపల్లె నియోజకవర్గ కార్యదర్శి మురళి దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్ లు డిమాండ్ చేశారు. మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కంటి రామచంద్ర మంచాల భారతీయుడు మంచాల హరి కుమారులను పరామర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ... కురబలకోట మండలం ముదివేడు గ్రామ పొలం సర్వేనెంబర్ 401/2,401/5, 1601/2%ఝ%, 183/1,255/2 లలో మొత్తం ఎనిమిది ఎకరాల 26 సెంట్లు భూమి కంటి రెడ్డమ్మ మరియు లేట్ కంటి



వెంకటరమణ ల పేర్ల మీద ఉండగా, వీరి దాయాదులైన కంటి శాంతప్ప కంటి సంజీవ కంటి వెంకటరమణ కంటి రామకృష్ణ కంటి కృష్ణప్ప కంటి భాస్కర్ కంటి గంగాద్రి తదితరులు ఈ భూమిలో వాటా ఉందని నిరంతరం గొడవలు పడటం దాడికి పాల్పడడం చేస్తుండే వారిని తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే నాలుగు దపాలు ప్రస్తుతం దాడికి పాల్పడిన వారిపై కేసులు కూడా నమోదు కాపాడి ఉన్నాయని తెలిపారు. ఈ భూమి వివాదంలో మదనపల్లె కోర్టు కంటి రెడ్డమ్మకు అనుకూలంగా తీర్పుని ఇవ్వడం, అలాగే హైకోర్టు కంటి రెడ్డమ్మకే భూమిని స్వాధీన పరచమని తీర్పునివ్వడం వలన ఈ భూమి మాకు దక్కదనే ఆక్రోషంతో ఈరోజు తెల్లవారుజామున బాధితులైన కంటి రామచంద్ర మంచాల భారతీయుడు మంచాల హరికుమార్ లు బురకాయల కోటలోని హరికుమార్ నివాసంలో నిద్రిస్తున్న సమయంలో నిందితులు మంచం మీద నిద్రిస్తున్న రామచంద్రను మంచం తో సహా తీసుకుని చీకటి ప్రదేశంలోకి వెళ్లి హత్య చేస్తున్న సందర్భంలో మంచాల భారతీయుడు హరికుమార్ లు మేల్కొని నివారించబోగా మూకుమ్మడిగా అందరూ రాళ్లతో దాడి చేసి కత్తులతో దాడి చేసి చంపే ప్రయత్నం చేశారని తెలిపారు. నిందితులు ఇంతలా బరితెగించడానికి రెవెన్యూ మరియు పోలీసు వ్యవస్థలు నిందితుల పట్ల కఠినంగా వ్యవహరించకపోవడమే కారణమని తెలిపారు అందువలన ఇప్పటివరకు ఐదు సార్లు దాడికి పాల్పడి, చంపే ప్రయత్నం చేసిన నిందితులపై కిడ్నాప్ హత్యాయత్నం కేసులు నమోదు చేయడంతో పాటు రౌడీషీట్ ఓపెన్ చేసి బాధితులకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బాధితులు, బాధితుల బంధువులు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 6న కలశ పున:ప్రతిష్ట

ప్రొద్దుటూరు, ఆగష్టు 30, పబ్లిక్ టుడే : స్థానిక రామేశ్వరం లోని ముక్తి రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో సెప్టెంబర్ 6న కలశ పున:ప్రతిష్ట నిర్వహిస్తున్నామని ఆలయ ఈఓ శ్రీధర్, పాలకమండలి చైర్మన్ మార్తల రాజారెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక ఆలయం లో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ దాదాపు గత నెల రోజుల క్రితం కోతులు కదిలించడం వలన ముక్తి రామలింగేశ్వర స్వామి వారి ఆలయం మీద కలశంలో 5 భాగాలలో 2 భాగాలు క్రింద పడ్డాయని, క్రింద పడిన భాగాలన్ని ఆలయంలోనే భద్రంగా వున్నాయని తెలిపారు. కాగా సెప్టెంబర్ 6న ఆలయంలో సంప్రోక్షణ, హెూమాలు, అభిషేకాలు నిర్వహించి, కలశ పున:ప్రతిష్ట జరుపుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## సికె దిన్నె పోలీస్‌స్టేషన్ సీఐగా బాల మద్దిలేటి

చింతకొమ్మదిన్నె : పబ్లిక్ టుడే,చింతకొమ్మ దిన్నె రూరల్ గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఉద్దె బాల మద్దిలేటి శనివారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో కడప తాలూకాలో ఎస్సైగా పనిచేశారు,ప్రస్తుతం ప్రొద్దుటూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తూ చింతకొమ్మదిన్నె కు బదిలీపై వచ్చారు,ఇక్కడికి పది రోజుల క్రితం బద్వేల్ నుంచి సీఐ నాగభూషణం రాగా అంతలోనే ట్రాన్స్ఫర్ అయ్యి ప్రొద్దుటూరు కు వెళ్లారు.

## క్రమశిక్షణకు మారు పేరు సుబ్రమణ్యం, రాఘవరెడ్డి



చింతకొమ్మదిన్నె : పబ్లిక్ టుడే,అర్థ గణాంక శాఖ జిల్లా పర్యవేక్షుడు ఏ వీ సుబ్రమణ్యం,డిప్యూటీ స్టాటి స్టికల్ ఆఫీసర్ రాఘవ రెడ్డిలు ఉద్యోగ విధుల్లో స్నేహం,సేవా భావం కలిగి ఉండేవారని రిటైర్డ్ స్టాటిస్టికల్ ఆఫీసర్ దాసరి సుధాకర్ అన్నా రు.శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సభా భవనం లో జిల్లా ఎకనామికల్ అండ్ స్టాటిస్టిక్స్ జిల్లా అధికారి ఎ.హజరతయ్య అధ్యక్షతన సుబ్రహ్మణ్యం, రాఘవ రెడ్డిల ఉద్యోగ విరమణ, అభినందన సభా కార్యక్రమాన్ని నిర్వహించారు, ఇందులో ప్రత్యేక అతిధి గా హాజ రైన దాసరి సుధాకర్ మాట్లాడుతూ ఉద్యోగంలో ఎలాంటి మచ్చ లేకుండా పని చేసి ఉన్నత లక్ష్యాల కు చేరుకొన్నారని అన్నారు.వా రిద్దరూ విధుల్లో క్రమ శిక్షణ కలిగి ఉండే వారని అన్నా రు.ఉద్యో గంలో చిన్న,పెద్ద అనే భేదం లేకుండా సహచర ఉద్యోగులను సమానంగా చూసే వారిని చెప్పా రు.వారు తమ శేష జీవితాన్ని ప్రశాంతంగా ఆధ్యా త్మికంగా గడ పాలని ఆకాంక్షించారు.ఈ కార్య క్రమంలో వారి సహచర ఉద్యోగులు,కుటుంబ సభ్యులు, మిత్రు లు తదితరులు పాల్గొని ప్రసం గించారు.

## అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా శిక్షణ

పబ్లిక్ టుడే సుండుపల్లి: ఆగష్టు 30: సుండుపల్లి మండలం ఎంపీడీవో ఆఫీస్ నందు అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉల్లాస్- వయోజనులకు విద్య నేర్పించి అక్షరాశు లుగా మార్చే కార్యక్రమంలో భాగంగా వాలంటీరి ల కు,టీచర్లకు ఫండ మెంటల్ లిటరసీ, లీగల్ లిటరసీ, ఫైనాన్షియల్ లిటరసి పైన మొత్తం 125 మంది స్వచ్ఛంద ఉపాధ్యాయులకు అక్షర కేంద్రాలను నిర్వహించడంపై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టు రవీంద్ర నాయక్, ఉపాధి హామీ ఏపీఎం మాలిక్ భాష, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



# చెన్నూరులో మళ్లీ పండుగ వాతావరణం నెలకొనేనా..?

## పోలీసుల కట్టుదిట్టమైన చర్యలతో సాధ్యపడేనా.!

చెన్నూరు (పబ్లిక్ టుడే) జిల్లావ్యాప్తంగా చెన్నూరు మండలం అంటే అన్ని రంగాలలో పేరుగాంచిన కూడా ఒక పండుగలుజరుపుకునే విషయంలో మాత్రం బిక్కుమంటూ, భయానక వాతావరణంలోఓ వర్గం వారు పోలీసుల కట్టుదిట్టమైన బందోబస్తుల మధ్య పండుగలు జరుపుకోవలసిన దుస్థితికి బాధపడక తప్పడం లేదు. పోలీసులు ఇరు వర్గాలపై నిగా పెట్టి ఉన్న తప్పులను కనుగొని జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం చూపి మళ్ళీ పండుగ వాతావరణం వస్తుందా అనే సంశయంలో ప్రజలు ఉన్నారనేచెప్పాలి. గురువారం రోజు తూర్పుహరిజన వాడ ప్రజలకు ఊరేగింపు చేయకుండా ఓవర్గం వారు అడ్డగించడం పరస్పరం ఉద్రిక్తతలకు దారి తీయడం వెంటనే డిఎస్పి ఆధ్వర్యంలో సిఐ కృష్ణారెడ్డి ఉద్రిక్తతల్ల లేకుండా శాంతింప చేయడం జరిగిన ,అనంతరం శనివారం రోజు తూర్పు హరిజన వాడ ప్రజలుముకుమ్మడిగా మరో వర్గంపై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో అటు వర్గంలోని ఆరుగురుపైపోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిసింది. అలాగే ఉద్రిక్తతల మధ్య ఉన్న ఉన్న వాతావరణం సరిదిద్దడానికి శుక్రవారం రోజు పూర్తిస్థాయిలో గ్రామ వీధుల్లో 144 సెక్షన్ విధించడం జరిగింది. దీంతో ఇది వర్గాలనుశాంతింప చేసిన పోలీసులు శనివారం రోజు 144 సెక్షన్ తొలగించి మళ్లీ ప్రజలను మామూలు వాతావరణ పరిస్థితి తేవడం జరిగింది. నేటి వేగవంతమైన జీవితాల్లో రైతులు, ప్రజలు వారి పిల్లలు నిత్యం కష్టించి ఏదో పండుగల సమయాల్లో అందరూ కలిసి ఆనందోత్సవాల మధ్య పండుగలు జరుపుకోవాలని ఇందులో హిందువుల పండుగలో ముఖ్యంగా వినాయక చవితి వేడుకలను 11 రోజులు పాటు ఎంతో వైభవంగాకోలాహలంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం ప్రతీతి.

అయితే ఎంతో ఆశతో ఇళ్లకు చేరుకున్న ఉద్యోగస్తులు,బంధువుల ఆశలు అడియాశలుగా మిగిలిపోతున్నాయని చెప్పాలి. ఎంతైనా పూర్వకాలం నుంచి చెన్నూరు అంటే ఘర్షణలకు, ఉద్రిక్తతలకు పేరుగాంచిన విషయం అందరికీ తెలిసిన విషయమే. అయితే క్రమేనా వీటి పరిస్థితులు తగ్గిపోయి మళ్ళీ ప్రశాంత వాతావరణంలో పండుగ చేసుకుంటున్న సమయంలో ఈ ఉద్రిక్త సంఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరంగా భావించాలి. ఎవరికి ఎన్ని కష్టాలు ఉన్నప్పటికీ కేవలం పండుగ సమయంలో మాత్రమే కుటుంబాలు కొంతమేరకు అన్ని మరిచిపోయి ప్రశాంతంగా గడుపుతామని తలంపును అడ్డుకట్టపడుతోందనీ ప్రజలు భావిస్తున్నారు. ఓ వర్గం జరుపుకునే అన్ని పండుగలకు మరో వర్గం వారు వచ్చినా కూడా ఎటువంటి అభ్యంతరాలు లేకుండా చూసుకుంటున్నారు. ఇదే సంక్రాంతి పండుగ సమయంలో పెన్నా నదిలో పర్వేట సమయంలో రెండో వర్గం వారు వచ్చి ఎంతో సంతోషంగా ఆనందిస్తున్నారు. ఇదే లాగున దేవర జాతర సమయాల్లో రెండో వర్గం వారు ఎక్కడ వచ్చి ఎలా తిరిగినా కూడా వారికి ఎటువంటి అభ్యంతరం చెప్పేవారు కాదు. దీనిబట్టి చూస్తే ఓవర్గం వారి పండుగలను రెండవ వర్గం వారు చూసి ఆనందించడం సంతోషకరమే. అటువంటి అప్పుడు మరో వర్గం చేసుకునే పండుగలకు కనీసం వారివారి పూజా ప్రాంగణాల వైపు కూడా వెళ్లలేని పరిస్థితి మరొక వర్గం వారిది. ఇటువంటి వివక్షల మధ్య ఎక్కువ పండుగలు జరుపుకునే వర్గం వారిని చీటికిమాటికి బెదిరిస్తుంటే ఎంతవరకు సమంజసం అని పలువురు స్థానిక నాయకులు ప్రజలు అడుగుతున్నారు. ఈ విషయాలన్నింటిపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నించాలని నాయకులు ప్రజలు జిల్లా అధికారులను అడిగినందుకు సిద్ధమవుతున్నారు.

# ప్రత్యేక ఆకర్షణగా మహాగణపతి

## బలిజ వీధిలో ఏర్పాటు చేసిన గణనాథుడు

రామసముద్రం, పబ్లిక్ టుడే: మండల కేంద్రంలో బలిజ వీధిలో ఏర్పాటు చేసిన వినాయకుడు భక్తులను ప్రజలను ఎట్టగాను ఆకట్టుకుంటున్నాడు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా మండలంలో అనేక విధాలుగా అనేక రూపాలలో విగ్నేశ్వరుడు కొలువుదీరారు. అందులో భాగంగానే బలిజ వీధిలో స్థానికులు ఏర్పాటుచేసిన కైలాస పర్వతంలో కూర్చొని తపస్సు చేస్తున్నట్టు ఆ పార్వతి పుత్రుడైన ఆ మహాగణపతిని ఏర్పాటు చేశారు. మంచి ప్రశాంతత వాతావరణంలో ఆహ్లాదకరంగా ఉన్నట్టు అనిపిస్తుంది. సందర్శకులు తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారిని చూసి దర్శించుకుని వెళుతున్నారు. ఇలా ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేయడం మండలంలో ఇదే మొదటిసారి అలాగే కొనసాగుతున్న వినాయక చవితి ఉత్సవాలు నాల్గవ రోజు వాల్మీకి వీధి, ఏఎస్ కాలనీ, బీసీ కాలనీ, ఆంజనేయస్వామి కాలనీ, గాజుల నగరం, బలిజ వీధి, గందోడి వీధి, చింతల వీధి, కర్నాల వీధి, ఎగువ దిగువ హరిజనవాడాలలో, ఉట్టుగోల్లపల్లి, గుంతల పేట వివిధ ప్రాంతాలలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాలకు నాలుగవ రాజు శనివారం అత్యంత వైభవంగా అభిషేకాలు నిర్వహించి ప్రజలు దర్శించుకున్నారు. నేడు పలువురు గ్రామాలలోనూ స్వామివారి నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. మండపాల దగ్గర ఎలాంటి అవార్చనయ సంఘటనలు చోటు చేసుకుంట ఎస్సై రమేష్ బాబు గట్టు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. మండపాలను ప్రత్యేకంగా పరివేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బలిజ వీధి యూత్,భక్తులు ప్రజలు నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.






# తంబళ్లపల్లె సమస్యలపై స్పందించిన జేసీఆర్

తంబళ్లపల్లె ఆగస్టు 30 పబ్లిక్ టుడే : తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో గత వైకాపా పాలనలో మురికి నీటి కాలువలు నిర్మించి పైన మూతలు వేయకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నట్లు స్థానిక మహిళలు అధికారులను నిలదీశారు. అదేవిధంగా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని కాలనీ, సాలె వీధిలో మురికి నీటి కాలువలు రోడ్లపై ప్రవహించడం పై స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో థామస్ రాజా లు ఈ సమస్యను తంబళ్లపల్లి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే కాలవలు పై మూతలు, కాలనీలో మురికి నీటి కాలువలు నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి యుద్ధ ప్రాతిపదికన కాలువలు పై మూతలు, కాలువల నిర్మాణాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వినోద్ కుమార్ కు సూచించారు. సమస్యలపై స్పందించిన జయచంద్రారెడ్డి తో పాటు అధికారులను కూటమి ప్రభుత్వాన్ని స్థానిక ప్రజలు ప్రశంసిస్తున్నారు.

# ఘనంగా పార్వతీ తనయ విగ్రహాల నిమజ్జనం

చెన్నూరు (పబ్లిక్ టుడే): మండలంలోని అన్ని గ్రామాలతో పాటు చెన్నూరులోని భవాని నగర్, రామాలయం వీధి, పోలయ్య గారి వీధిలోని పార్వతి తనయ విగ్రహాలను ఎంతో ఉత్సాహంతో కోలాహలంతో శనివారం రోజు పెన్నా నదిలో నిమజ్జనం గావించారు. ఈ పండుగను పురస్కరించుకొని ముఖ్యంగా యువత చిన్నపిల్లలుకు ఆటల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేయడం జరిగింది. దీంతో పాటుయువతీ యువకులకు ఉత్సాహం నెలకొనెందుకు ఉట్టి కొట్టే కార్యక్రమం భవన్ నగర్ లో జరుపుకోవడం యువతకు ఎంతో ఆనందాన్ని కలగజేసింది. అలాగే అన్ని ప్రాంతాలలో అన్నసంతర్పణ కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యంగా భవాని నగర్ లో ఏర్పాటైన గణనాథుని లడ్డు ప్రసాదాన్ని వేలంపాటలో 11,500కు స్థానికలు అందుకోవడం జరిగింది. చేతిలో ఉంచిన ప్రసాదం ఎంతో పవిత్రమైనదిగా తలచి ప్రతి విగ్రహం చేతిలోని లడ్డు ప్రసాదాన్ని వేలంపాట వేయటం అందులో ఎక్కువ వేలం పాడిన వారు ప్రసాదాన్ని దక్కించుకోవడం ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయం.



ఇదే తరహాలో అన్ని విగ్రహాల వద్ద వేలంపాట జరుగుతూనే ఉంటుంది. విఘ్నాలను తొలగించే వినాయకుని నిలపడం సులభమే కానీ ఆయనను నిలిపినన్ని రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనకు నిత్యం ఏదో ఒక ప్రసాదం చేసి భక్తులకు పంచిపెట్టడం తప్పనిసరిగా చేయాల్సిన పద్ధతి. ఈ విషయాలలో నేటి యువత ఎంతో భక్తిశ్రద్ధలతో ఓర్పు, సంయమనంతో రాత్రింబవులు మేల్కొని పూజలు సక్రమంగా జరిగేటట్లు చూసుకోవడం యువతను ప్రశంసించే విషయంగానే చెప్పుకోవాలి. నేటి యువతరం అన్ని విషయాలకు ఓర్పు తక్కువే అయినా కూడా ఒక విఘ్నేశ్వరుని విషయంలో యువతకు ఆ వినాయకుడే వీరి రూపంలో పూజలు జరిపించుకుంటాడని విషయం స్పష్టంగా తేటతెల్లమవుతుంది. పూజల విషయంలో కానీ, అన్నసంతర్పణ విషయంలో కానీ యువత అంతా కలిసికట్టుగా, ఎంతో సమైక్యతతో విఘ్నేశ్వర ముక్కుబడును తీర్చి ఆయన కృపకు పాత్రులై ఆయనను నిమజ్జనం చేసి శాంతింప చేయడం అందరూ గర్వించదగ్గ విషయమేనని చెప్పాలి .శనివారం రోజు కూడా సిఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు మధ్య విఘ్నేశ్వర విగ్రహాలను చెన్నూరుపెన్నా నదిలో నిమజ్జనం గావించారు.



## నూతన సీఐని కలిసిన టీడీపీ నాయకులు

ములకలచెరువు, పబ్లిక్ టుడే: ములకలచెరువు సర్కిల్ నూతన సిఐ వెంకటేశులును మండల టీడీపీ కన్వీనర్ పాలగిరి సిద్ద, టీడీపీ నాయకులు కలిశారు. శనివారం సర్కిల్ కార్యాలయంలో సిఐను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా గత వైకాపా ప్రభుత్వంలో తెదేపా నాయకులు పై జరిగిన అన్యాయాలను సీఐ దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా సర్కిల్ పరిధిలో పార్టీలు కచ్చితంగా ఉండాలని కోరారు. గత ప్రభుత్వంలో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అంగళ్లు కు వచ్చిన సమయంలో వందల సంఖ్యలో టిడిపి నాయకులు పై కేసులు బనాయించారు అన్నారు. సిఐను కలిసిన వారిలో టీడీపీ నాయకులు మండల ఉపాధ్యక్షుడు వెంకటస్వామి, బి.సి సెల్ అధ్యక్షుడు చెన్నకృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షుడు జె.సి.బి. సుభాకర నాయుడు మరియు మండల నాయకులు కె. నాగరాజు,తంబళ్ల శివన్న, సుధాకర్ నాయుడు, ఉమాశంకర్, శ్రీధర్, నాగ మల్లప్ప,బి.శ్రీనివాసులు, బి.చంద్ర, సోము, రవి.జి, ఆది, రామచంద్ర, సోమశేఖర్, చాను, ఇమామ్, జి.నాగేంద్ర, సి.భూపతి, మోహన విజయ్‌కుమార్, శివన్న, ఇతుహల్లా, కట్ట కిరణ్, కృష్ణ, సినా తదితరులు పాల్గొన్నారు.

## పేదల ప్రాణాలకు భరోసా సీఎంఆర్ఎఫ్

### ఎమ్మెల్సీ సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి



పులివెందుల టౌన్ ( పబ్లిక్ టుడే ) రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమంది పేద ప్రజల ప్రాణాలకు భరోసాగా సీఎంఆర్ఎఫ్ ఉందని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి అన్నారు. శనివారం తన నివాసం వద్ద శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధి దారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. నియోజకవర్గంలో దాదాపు 20 మంది లబ్ధిదారులకు 16,67,281/- రూపాయలు చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసుల రెడ్డి ,తాళ్లపల్లి వెంకటేశ్వర రెడ్డి , జ్ఞానేశ్వర్ నాయుడు, ముచ్చుమర్రి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు

### అన్నదానం నిర్వహించిన ఉత్సవ కమిటీ

పులివెందుల టౌన్ (పబ్లిక్ టుడే ) పులివెందులలోని ఎర్రగుడిపల్లె వెంకటాపురం రోడ్డులో వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన శ్రీ లలిత గణపతి స్వామివారి వద్ద కాలనీవాసులు గత నాలుగు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదానంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కమిటీని ప్రశంసించారు. అనంతరం లడ్డు వేలం పాట నిర్వహించడంతో అదే కాలనీకి చెందిన భార్గవి అనే యువతి 15,100కు పాడి లడ్డును దక్కించుకుంది. లడ్డున దక్కించుకున్న భార్గవికి ఉత్సవ కమిటీ శుభాకాంక్షలు తెలిపింది.

# అమృత సముద్రం భగవద్గీత

మైదుకూరు పబ్లిక్ టుడే : భగవద్గీత అన్ని జ్ఞానాలకు మూలమని, తరగని ఆధ్యాత్మిక నిధియని, అనంతమైన అమృత సముద్రమని కడప చిన్మయ మిషన్ అధ్యక్షులు స్వామి తురీయానంద సరస్వతి అన్నారు. శనివారం సాయంత్రం కడప పట్టణం పాత కడపలో 'దశమహావిద్వాన్ ' శ్రీ నాగేంద్ర మహోధర స్వామి, గార్ల ఆశీస్సులతో 'సనాతన ధర్మ సామూహిక ప్రార్ధనా దేవాలయాల సంస్థ' ప్రారంభించారు. ఈ సందర్భంగాతురీయానంద సరస్వతి సందేశం ఇస్తూ ప్రపంచంలో అన్ని ఆధ్యాత్మిక సాహిత్యాలలో భగవద్గీత తో సమానమైన, స్ఫూర్తిదాయకమైన గ్రంథము మరొకటి లేదని, గీతను అనుసరించిన మానవుడు ఉత్తమ జీవన విధానాన్ని అలవర్చుకుంటాడని అన్నారు. సభాధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ రామాయణ, భారత,భాగవతాలు నేటి సమాజానికి ఎంత ఉపయోగకరంగా ఉంటాయో స్పష్ట పరిచారు. ముఖ్య అతిథి మామిళ్ల వెంకటరమణయ్య గారి లోకనాథం ప్రసంగిస్తూ నేటి యువత ఉత్తమ జీవన విధానాన్ని




అలవర్చుకోవాలంటే రామాయణం కంటే మించిన నీతి శాస్త్రం మరొకటి లేదని చెప్పి రామాయణ ప్రత్యేకతను వివరించి చెప్పారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన పసుపులేటి శంకర్ సనాతన ధర్మాన్ని గురించి చెబుతూ సనాతనమంటే ముగింపు లేనిదని, ఇది కేవలం మతం కాదని, జీవితాన్ని నడిపించే నియమమని, నిజాయితీ,దయ,సద్భావన,సత్యం వంటి సద్గుణాలను పెంపొందించుకోవడమే సనాతన ధర్మమని,ప్రతి మనిషికి భగవద్గీత పరిష్కారం చూపుతోందని, గీతలో పిరికితనం వదిలివేయమన్నారని ధైర్యంగా కర్మలను చేయమన్నారని, ఇది జీవితంలో చాలా ముఖ్యమైన విషయమన్నారు సంస్థ వ్యవస్థాపకులు కాల్వ సోమ కళానాథరెడ్డి తన ప్రసంగంలో ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించే వారికి ఈ సంస్థ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనే ఉద్దేశంతోనే ప్రారంభించమన్నారు. ఆత్మీయ అతిథులు కొవ్వూరు రామసుబ్బారెడ్డి,దేసు వెంకటరెడ్డి, నందారపు చెన్న కృష్ణారెడ్డి, చెన్నం శెట్టి శశి కుమార్, బంద్రెడ్డి సతీష్ కుమార్ రెడ్డి, కల్లూరు విజయానంద రెడ్డి, డాక్టర్ కృష్ణ ప్రసాద్, సనాతన ధర్మ విశిష్టతను చెప్పారు .గౌరవ అతిథులు యడవల్లి భాస్కర్ వర్మ, పట్టుదీరు సూర్యనారాయణ, కె ఆర్ కె ఉమామహేశ్వర బాబు, సింగమల వెంకట రమణారెడ్డి, డాక్టర్ జి గురు ప్రసాద్, రంగిశెట్టి కీర్తి కుమార్, బ్రహ్మపురి సురేష్ కుమార్, జెకె కృష్ణ సింగ్, బి జనార్ధన్,గాజుల సుబ్రహ్మణ్యం గార్లు సనాతన ధర్మ సామూహిక ప్రార్ధన దేవాలయాల సంస్థ కార్యాచరణ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో వందలాది ఆధ్యాత్మిక చింతనాపరులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారం రోజే ప్రజా సమస్యలపై గళం విప్పిన జడ్పీటీసీ లతారెడ్డి



పులివెందుల ( పబ్లిక్ టుడే ): పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నిక లో విజయం సాధించిన మారెడ్డి లతారెడ్డి ప్రమాణ స్వీకారం రోజే ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించారు. శనివారం కడప జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశములో నూతనంగా ఎన్నికైన మారెడ్డి లతారెడ్డి చే సభా అధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జడ్పీ సమావేశంలో యర్రబల్లె చెరువుకు నీళ్లు ఇచ్చేందుకు ఎటువంటి ఆటంకాలు ఎదురుకాకుండా తొందరగా జీవో తీసుకురావాలని జడ్పీ అధ్యక్షుడు దృష్టికి మారెడ్డి లతా రెడ్డి తీసుకెళ్లారు. జడ్పీ అధికారులు అందుకు సంబంధించిన జీవో ప్రాసెస్ లో ఉందని త్వరలోనే ఆ జీవో వస్తుందని లతా రెడ్డి అడిగిన ప్రశ్నకు హామీ ఇవ్వడం జరిగింది. ఇలా ప్రమాణ స్వీకారం రోజే ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సభలో ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. పులివెందుల ప్రజలు నాపై నమ్మకం ఉంచి జడ్పిటిసిగా ఎన్నుకున్నారని వారి నమ్మకాన్ని ఉమ్ము చేయకుండా భవిష్యత్తులో కూడా ఇలానే ప్రజా సమస్యలపై పోరాడుతానని జడ్పీటీసీ లతా రెడ్డి తెలిపారు.

## శ్రీరామ సేన పిడబ్ల్యూడీ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రొద్దుటూరు, ఆగష్టు 30,పబ్లిక్ టుడే : స్థానిక వైఎంఆర్ కాలనీ లోని శ్రీరామ సేన పిడబ్ల్యూడీ యూత్ ఆధ్వర్యంలో పిడబ్ల్యూడీ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన మట్టి గణేశుని వద్ద శనివారం అన్నదానం నిర్వహించారు. అయ్యప్ప స్వామిని తలపించే విధంగా వీరు గణేశుని ఏర్పాటు చేసి 18 మెట్లు కూడా ఏర్పాటు చేయడం విశేషం. అదేవిధంగా సుబ్రహ్మణ్య, లక్ష్మీదేవి ప్రతిమలను గణేశుని ప్రతిమకు కుడి ఎడమ వైపున, మండపం బయట ఆదియోగి (శివయ్య) విగ్రహం ఏర్పాటు చేశారు. శనివారం మధ్యాహ్నం దాదాపు 2500 మందికి కమిటీ వారు అన్నప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సేన పిడబ్ల్యూడీ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రావి, వేప చెట్లకు కళ్యాణం

### అన్నదానంలో వైయస్ మనోహర్ రెడ్డి

పులివెందుల టున్ (పబ్లిక్ టుడే): పులివెందుల పట్టణంలోని స్థానిక గాడి చర్ల వారి వీధిలో వెలసిన రాగి చెట్టు వేప చెట్టు లకు శనివారం కళ్యాణం నిర్వహించారు. ఎడాల సుబ్రహ్మణ్యం దంపతుల, భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణాన్ని అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, అంకాలమ్మ ఆలయ చైర్మన్ నాగేంద్రప్రసాద్ లు హాజరై కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం అర్చకులు వారిని శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వినాయకుని మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. కార్యక్రమంలో వరసిద్ధి వినాయక భక్తమండలి, యువజన మండలి సభ్యులు పాల్గొన్నారు.



# పులివెందుల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



పులివెందుల టౌన్ (పబ్లిక్ టుడే ): పులివెందుల ప్రాంత అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని బిజెపి నాయకులు అనిల్ కుమార్, శివ, తరుణ్, బాబావలి, వాజ్ పాయి లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో భ్రష్టు పట్టిన పాలనను తిరిగి గాడిన పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా పులివెందులలో యూజీడి, తాగునీరు, విద్యుత్ మరికొన్ని ప్రధాన రంగాలపై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. ఈ విషయమై ఇటీవలే కూటమినేత బీటెక్ రవి ఆయన సతీమణి పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డిలు కలెక్టర్ కు అన్ని విషయాలు వివరించారన్నారు. ఇక తమ పార్టీ సీనియర్ నేత వంగల శశి భూషణ్ రెడ్డిని రాష్ట్రస్థాయిలో అధికార ప్రతినిధిగా నియమించడం పట్ల ఇక పులివెందులలో అభివృద్ధి వేగం పుంజుకుంటుందన్నారు. పులివెందులలో ఇటీవల కొన్ని సమస్యలను తమ నాయకుడు తిరుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, వాటికి పరిష్కారం కూడా లభించిందన్నారు. కూటమి ప్రభుత్వ హయాములో పులివెందుల అంచలంచెలుగా అభివృద్ధి చెందుతుందని ఈ విషయమై ప్రతిపక్ష పార్టీలు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని తెలిపారు.

# జలహారతికి తరలివెళ్లిన టిడిపి శ్రేణులు



తంబళ్లపల్లె ఆగస్టు 30 పబ్లిక్ టుడే : కురబలకోట మండలం దొమ్మనబావి వద్ద తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి నిర్వహిస్తున్న జలహారతి కార్యక్రమానికి తంబళ్లపల్లె మండలం నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. జల హారతి సందర్భంగా దాసరిపల్లి జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలోని చెరువులకు హంద్రీనీవా జలాలతో నింపుతామని హామీ ఇవ్వడంతో తంబళ్లపల్లె మండల టిడిపి శ్రేణులతో పాటు రైతులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. మండలంలో పెద్దేరు ప్రాజెక్టు, చిన్నేరు ప్రాజెక్టు, బయమ్మచెరువు, కోటకొండ చెరువు, కన్నెమడుగు చెరువు, బాలిరెడ్డి చెరువు, అక్కమ్మ చెరువు, రా చెరువు, పంచాలమర్రి చెరువు, గుండ్లపల్లి చెరువు, గోపి దిన్నె చెరువు, అన్నగారి పల్లి ఆనకట్ట ఇరిగేషన్ చెరువులతోపాటు పలు చిన్న చెరువులు, కుంటలు భవిష్యత్తులో కృష్ణా జలాలతో కళకళ లాడనున్నాయి.కృష్ణా జలాలను కరువు ప్రాంతమైన తంబళ్లపల్లెకు తరలిరావడానికి సహకరించిన అపర భగీరథుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఇందుకు సహకరించిన దాసరిపల్లి జయచంద్ర రెడ్డిని తంబళ్లపల్లె మండల రైతులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె మండల టిడిపి, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఉచిత పశువైద్య శిబిరానికి విశేష స్పందన

రామసముద్రం.పబ్లిక్ టుడే : మండలంలోని ఊలపాడు పంచాయతీ బి కురపల్లి గ్రామం నందు శనివారం పశువైద్య అధికారి పావని ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ఉచిత పశు వైద్య శిబిరం నందు బొటాక్స్ స్ప్రే 124 దూడలకు నట్టల నివారణ మందు 20 పాడి పశువులకు చికిత్సలు 11 చూడి పరీక్షలు 4 నిర్వహించామని అనంతరం వర్షాకాలంలో వచ్చే వ్యాధులు పట్ల రైతులు అపరిమితంగా ఉండాలని ఆమె తెలిపారు.అలాగే సబ్సిడీ జొన్నలు70/ శాతం ప్రభుత్వం నుండి మనకు వచ్చాయని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఈఓ భాను ప్రకాష్ పశు సహాయకులు రవికుమార్ అక్షయ్ రమేష్ పాడి రైతులుపాల్గొన్నారు.





# గరుడ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీరంగనాథుడు

పులివెందుల (పబ్లిక్ టుడే ) పులివెందుల శ్రీ రంగనాథ స్వామి వారి నూలు పూజ పవిత్రోత్సవాల్లో భాగంగా శనివారం గరుడ వాహనంపై భక్తులకు శ్రీ రంగనాథుడు దర్శనమిచ్చారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీరంగనాథ స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణరాజేష్ శర్మ ,నాగపణి శర్మ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూలు పూజ పవిత్రోత్సవాల్లో భాగంగా మూడవ రోజు ఉదయం స్వామి వారి మూలవిరాట్ కు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఆలయ ఈవో కొట్టే వెంకటరమణ, ఉభయ దారులు భక్తులు పాల్గొన్నారు.

# అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్సీ సతీమణి ఉమాదేవి

పులివెందుల టౌన్ ( పబ్లిక్ టుడే ) పులివెందుల పట్టణంలోని వినాయక స్వామి విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి పాల్గొన్నారు.శనివారం పులివెందుల పట్టణంలోని భక్తతులందరూ విరివిగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. పులివెందుల పట్టణంలోని హైటెక్ కంప్యూటర్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన వినాయక స్వామి మండపం వద్ద ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అక్కడ ఆమెను ఘనంగా ఉత్సవ కమిటీ సభ్యులు సత్కరించా రు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున భక్తులు వచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు హైటెక్ కంప్యూటర్ సెంటర్ నిర్వాహకులు రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

